
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## ప్రభుత్వ దవాఖానాను సందర్శించిన ఎంపిపి

**యాచారం మే23,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాను సందర్శించి గ్రామాలల్లో ఉన్నటువంటి బస్తీ దవాఖానల గురించి డాక్టర్లు రాజ్యలక్ష్మి,వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాచారం మండలంలో 12 బస్తీ దవఖానాలు ఉన్నాయని డాక్టర్స్ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి దవఖానాలో 24గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండవాలని మెరుగైన సేవలు అందించాలని కోరారు.నిరుపేదలకు విద్య,వైద్యం ఎంతో అసవరమని ప్రభుత్వ వైద్య రంగంలో మెరుగైన సేవలు అందించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సూచనలు చేస్తున్న అమలు కావడం లేదని యాచారంలో తప్పక అమలు చేసే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.



యాచారం వైద్యాధికారులతో ఎంపిపి కొప్పు సుకన్య బాష

## గిరికొత్తపల్లిలో పర్యటించిన అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

**మాడ్గుల,మే23,ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని గిరికొత్తపల్లిలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ గురువారం పర్యటించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ పర్యవేక్షచిం చారు.గిరికొత్తపల్లి ప్రాతమికోన్నత పాఠశాలలో జరుగుతున్న రిపేరు పనులను పరిశీలించారు.పాఠశాల పున:ప్రారంభం నాటికి పనులు పూర్తికావాలని పంచాయితీ రాజ్ ఎఈ సూర్యవంశీని అదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీని వాస్‌రెడ్డి,డివిజన్ ఇంజనీర్ శ్రీనివాస్,ఎంపిడిఓ సరస్వతి,ఎంపిఓ వేజన్న,విద్యాధికారి సర్ధార్‌నాయక్ పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

## పది సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** జిల్లాలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జిల్లాలో జరిగే సప్లిమెంటరీ పదవ తరగతి పరీక్షలు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 25 పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఎండాకాలం దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సమయానుకూలంగా బస్సులు నడపాలని ,ఆర్టీసి అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా ఉండేటట్లుగా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాలు కల్పించాల్సిందిగా వైద్య శాఖ అధికారులకు సూచించారు. జూన్3 నుండి జూన్ 11 వరకు జరిగే పరీక్షలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి,ట్రాన్స్‌ఫోర్ట్ అధికారి జోషేఫ్,మిషన్ భగీరథ బాబు శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



ఖాజా మౌలన్ దర్గా వద్ద మొక్కులు తీర్చుకుంటున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, బర్కత్‌పల్లి నర్సిములు

**బంట్వారం, మే23, (ప్రభాతవార్త):** వచ్చె ఆగస్టు 15వ తేదీ నాటికి రైతులందరికి బ్యాంకు రుణాలు మాఫీ చేస్తామని, సీఎం రేవంత్ రెడ్డి తగిన చర్యలు తీసుకుంటారని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బర్కత్‌పల్లి నర్సిములు శాసనసభ ఎన్నికల సందర్భంగా స్థానిక ఖాజామౌలాని దర్గ వద్ద మొక్కులు మొక్కుకునగ, మొక్కును తీర్చుకున్న సందర్భంగా స్పీకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇస్తూ రుణమాఫీ మాత్రమే కాదు.. అర్హులైన వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బర్కత్‌పల్లి నర్సిములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.వెంకటేషం, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, నాయకులు మాలమొగులయ్య, నర్సిములు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, ఆలంపల్లి శ్రీనివాస్, సిద్దిరాములు, భీమ్‌రెడ్డి, తలారి వెంకటయ్య, పంది వేంకటయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దాదాపూర్‌లో వృద్ధురాలి దారుణహత్య




**దోమ, మే 23 ప్రభాత వార్త.** ఇంట్లో పడుకున్న వృద్దురాలు హత్యకు గురైన సంఘు టన మండల పరిదిలో నిదాదాపూర్ గ్రామము తాండాలో బుదవారాం నాడు రాత్రి జరిగింది. దోమ ఎస్ఐ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం దోమ మండలము దాదాపూర్ తాండాకు చెందిన పాత్లావత్ బాలమ్మ 65 తన భర్త తుక్యానాయక్ మృతి చెందడముతో నటుగురు కొడుకులు ఉన్న తాను కొడుకుల దగ్గర బోజనం చేసి ఒంటరిగా తన ఇంట్లో ఉంటున్నది. బుదవారం నాడు రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ముక్కుపోగు దొంగలించి గొంతుపై నులిమి హత్య చేశారు.ఈ విషయంపై మృతురాలి కొడుకు చిన్నవెంకట్ గురు వారం నాడు దోమ పోలిసులకు పిర్యాదు చేయగా మృతి చెం దిన స్తలంలో జాగిలాలను,క్లూస్‌టీంలను రప్పించి పరిశీలిం చారు. కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

## ఘనంగా తిరుమలనాథస్వామి కళ్యాణం

**పూడూరు, మే 23, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజు గురువారం రాత్రి శ్రీ తిరుమలనాథ స్వామి వారి కళ్యాణం,రథోత్సవ కార్యక్రయాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జాజుల నర్సింహ్మలు వేరువేరుగా పాల్గొని స్వామి వారికి పూజలు చైశారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.పలు గ్రామాలకు చెందిన భజన భక్తులు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలను ఆలా పించారు. ఈ సం దర్భంగా ఆలయ ఆవరణతో పాటు గ్రామం అంతా శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహ్మా స్వామి నామ స్మరణతో మార్మోగింది. శనివారం రాత్రి 10 గంటలకు స్వామివారి దోపోత్సవం, ఆదివారం ఉదయం 8.30 నిమిషాలకు సహస్ర పుష్పార్చన, సోమవారం ఉదయం 10.30 నిమిషాలకు ఛక్ర తీర్థం కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ జాజుల నర్సింహ్మ వివరించారు.సమయానుకూలతను బట్టి భజన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.

# జూకల్‌లో కొండెంగల స్వైరవిహారం

### ఫిర్యాదు చేసినా పట్టించుకోని అటవీశాఖ అధికారులు



**శంషాబాద్ మే 23,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామంలో గత కొంత కాలంగా కొండెంగలు హల్‌చల్ చేస్తున్నాయి. గ్రామస్తులు వీటిపై అటవీశాఖ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూకల్ గ్రామం పరిధిలో ఆరు నెలలుగా కొండెంగలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలోని వివిధ రకాల పండ్ల తోటలను నాశనం చేయడంతో పాటు గ్రామంలోనికి వచ్చి వ్యవసాయ పొలాలను సైతం పాడు చేస్తున్నాయి.


నివాస గృహాలకు వచ్చి హంగామా చేస్తున్నాయి. ఇల్లు పీకి పందిరి వేస్తున్నాయి. వాటిని అడ్డుకోబోయిన వారిని సైతం వదిలిపెట్టకుండా దాడులకు దిగుతున్నాయి. ఏకంగా గ్రామంలోనికి గుంపులు గుంపులుగా వచ్చి మనుష్యులపై దాడులకు తెగబడ్డాయి, గత ఆరునెలల పదేపదే అటవీశాఖ అధి కారులకు జూపార్క్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన వీటివలన గ్రామస్తులు క్షణక్షణం భయంతో కాలం వెల్లదీ స్తున్నారు. రాష్ట్రంలో అసలు ఆటవీశాఖ ఉన్నదా లేదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అడవుల్లో ఉండాల్సిన జీవాలు గ్రామాలపై దండెతుండడంతో ఏం చేయాలో పాలపోక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అటవీశాఖ అధికారులను గ్రామాలకు పంపించి వీటిని అడవుల్లోకి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మే 23, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు యూనిఫామ్స్ (దుస్తులు) అందించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం మూడుచింతపల్లి, కేశవరం గ్రామాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. మహిళా శక్తి టైలరింగ్ సెంటర్‌లను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫామ్స్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. గ్రామీణ అభివృద్ధి అధికారి సాంబశివరావుతో కలిసి సందర్శించి పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులచే స్కూల్ యూనిఫామ్స్ తయారు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎంత మేరకు దుస్తులను కుట్టటం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. దుస్తుల తయారీలో నాణ్యతను పాటించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి, విద్యార్థుల కొరకు అందిస్తున్న యూనిఫామ్స్ దుస్తులు సకాలంలో కుట్టించి అంఇంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆ తరువాత అదే విధంగ మూడుచింతలపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ ఆకస్మికంగ తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ కమిటీలతో మాట్లాడి పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లను,కాంపౌండ్‌వాల్‌ను పరిశీలించి చిన్న చిన్న మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతిస్కూల్‌లో ఎల్ఇడి బల్బులే వాడాలని ఆయన సూచించారు. పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకరావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను, ప్రైవేట్ పాఠశాలల కన్నా ధీటుగా తీర్చిదిద్దుతామని, తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేలా కమిటీ సభ్యులు విద్యార్థులను తల్లిదండ్రులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వత్సలదేవి, మెప్మా అధికారి అనిల్‌కుమార్, డిపిఎం సురేఖ, అసిస్టెంట్ డైరెక్టర్ లింగానందం, ఎఎంఓ రవీందర్‌రాజు, పంచాయతీరాజ్ డిఇ వేణుగోపాల్, ఎఇ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సులోచన,అధికారులు పాల్గొన్నారు.





మూడుచింతలపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అధికారులు

## రాకొండ పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు



కార్యదర్శిపై ఫిర్యాదు చేస్తున్న రాకొండ గ్రామస్తులు

**దోమ, మే 23 ప్రభాతవార్త** మండల పరిదిలోని రాకొండ గ్రామపంచాయతీకి సంబంధించిన జీపి జనరల్ ఫండ్ కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ప్రస్తుతం గ్రామ పంచాయితీ అకౌంట్‌లో 9 లక్షలు ఉన్నట్లు రాకొండగ్రామ మాజి సర్పంచ్ చాపల లక్ష్మయ్య,ఉపసర్పంచ్ కొత్తజంగయ్య,గ్రామస్తులు ఆరోపించారు.ఇట్టి 9 లక్షల రూపాయల నిధులను రాకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.రవి కుమా ర్ అవకతవకలకు పాల్పడి నట్లు తెలిపారు.ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శిబి.రవికుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం నాడు రాకొండ గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో దోమ ఎంపీడీవో కార్యలయం ముందు ధర్నా చేసి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య,ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, గ్రామ ప్రజలు మాట్లాడుతూ...రాకొండ గ్రామ పంచాయతీలో ఉన్న 9 లక్షల నిధులను కాజేయలని గత సర్పంచ్ మరిది చాపల నర్సింలు ప్రయత్నించివిఫలమైనాడు, కాని గత రెండు నెలల కింద వచ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ మాజీ సర్పంచ్ మరిది చాపల నర్సింలు తో కుమ్మకై గ్రామ పంచాయతీలోని నిధులను తప్పుడు లెక్కలు చుపించి కాజేయడం జరిగిందని తెలిపారు.ఇందులో గ్రామ కార్యదర్శి బి.రవికుమార్ తమ సమిప బందువులైన తొటమొని శ్రీనివాస్ పెరుపై 1 లక్ష 50 వేలు,పెదమాల నర్సింలు పై 50 వేల రూపాయలు విరీద్దపై కార్యదర్శి ఒక్కరే 2 లక్షల 50వేయిల రూపాయలు డ్రా చేసి అవినితికి పాల్పడ్డాడని అన్నారు.దింతోపాటు రాకొండ మాజి సర్పంచి మరిది చాపల నర్సింలు పనులు చెయకున్న కార్యదర్శి సాహకారంతో తప్పుడు ఎంబీ రికార్డ్‌లు సృష్టించి 5లక్షల 50వేయిల రూపాయలు డ్రా చేయడం జరిగిందని అన్నారు.గతంలో గ్రామ సభ నిర్వహించి అట్టి గ్రామసభలో గతంలో కూడ ఇదే చాపల నర్సింలు తప్పుడు బిల్స్,తప్పుడు ఓచర్స్ పెట్టి ఆర్‌డబ్లుఎస్ ఎఈ,పంచాయితీ రాజ్ ఎఈలు గ్రామాన్ని సందర్శించకుండా నాశిరకంగా చేసిన పనులను పరిశీలించకుండా తమ ఇష్టనుసారంగా తప్పుడు ఎంబీలు చేయడం జరిగి డబ్బులు ఎలా డ్రా చేశారని ప్రశ్నించారు.గతంలో కార్యదర్శి బి.రవి కుమార్ పనిచేసిన బోంరాస్‌పెట్ మండలం కాకార్లగండి తండా గ్రామ పంచాయతీలో కుడా ఇతనిపై అనేక అవినితి అరోపణలు,క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిపారు.ఇలాంటి గ్రామ కార్యదర్శి మా గ్రామంలోఉంటే గ్రామానికి ప్రజలకు తీవ్రఅన్యాయం జరుగుతుందని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ చాపల లక్ష్మయ్య మాజి వార్డ్ సభ్యులు జి.నర్సింలు బండి చిన్న నర్సింలు,మజ్జిగ వేంకటయ్య, సంతోష్,బండినర్సింలు,బండిజంగయ్య,బండినర్సింలు,చాపల శ్రీనివాస్, కొత్త చంద్రయ్య ,మజ్జీగనర్సింలు,మజ్జీగవెంకటయ్య,కావలి లక్ష్మయ్య, మజ్జీగమాహేష్, మజ్జీగ సంతోష్,మజ్జీగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ ఆగడాలను అరికట్టాలి

### బడ్జెట్ స్కూళ్లకు సర్కారు ప్రోత్సాహం అందించాలి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి

**వికారాబాద్,మే 23, ప్రభాతవార్త:** కార్పోరేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టి బడ్జెట్ స్కూళ్లకు సర్కారు తగిన ప్రోత్సాహం అందించాలని గుర్తింపు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ వివేకవాణి విద్యాలయంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్. రెడ్డి, రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ సి.రామ చంద్రయ్య, రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం.నాగయ్య ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయ శిక్షణ పొందిన నిరుద్యోగ యువకులకు బడ్జెట్ స్కూళ్లల్లో ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. వీరితో పాటు మరి కొంత మంది నిరుద్యోగులకు సైతం ఉపాధి అవకాశాలు బడ్జెట్ స్కూళ్లల్లో కల్పించడం జరుగుతుందన్నారు. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బడ్జెట్ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలు నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 వేలకు పైగా ప్రైవేట్ పాఠశాలలు కొనసాగుతున్నాయని, వాటిలో 9 వేలు బడ్జెట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ఈ పాఠశాలలో 4 లక్షలకు పైగా బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. 32 లక్షలకు పైగా విద్యార్థులకు విద్యనందించడం జరుగుతుందన్నారు. బడ్జెట్ పాఠశాలల్లో రూ.5 వేల నుంచి 25 వేల వరకు ఫీజులు తీసుకోవడం జరుగుతుందని, ఈ ఫీజు తోనే నాణ్యమైన విద్యను బడ్జెట్ పాఠశాలలే అందిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ, ట్రస్మా ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చి విద్యార్థుల అభివృద్ధికి పాటు పడుతున్నాయన్నారు. విద్యార్థులకు క్రీడా సంస్కృతి కార్యక్రమాలకు శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ా ముందంజలో బడ్జెట్ పాఠశాలలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతున్న బడ్జెట్ స్కూళ్లకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకం అందించి కార్పోరేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు డీసీఈబీ ఫీజు ఒకే విధంగా ఉండేవిధంగా చూడాలని పేర్కొన్నారు. పాఠశాల యజమా నులకు పాఠశాల సిబ్బందికి రూ.10 లక్షల ఉచిత బీమా సౌకర్యంకల్పించాలని తెలిపారు. విద్యుత్ బిల్లులో రాయితీ ఇవ్వడంతో పాటు బడ్జెట్ పాఠశాలల స్థాయిని బట్టి రుణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్ చింతల రామచంద్రయ్య, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఎం.నాగ య్య, జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకట్‌రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి ప్రకాష్, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు సి.చంద్రశేఖర్, కార్యదర్శి బస్వరాజ్, తాండూర్ పట్టణ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి మోహన్‌గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.లూయిస్, జిల్లా కన్వీనర్ సి.వేణు గోపాల్‌రావు, సభ్యులు అజారుద్దీన్, బాబురావు, సుధీర్, విక్రమ్‌రెడ్డి, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణ కేంద్రాలలో మహిళలతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,పాల్గొన్న జిల్లా డిఆర్‌డిఓ సాంబశివరావు, అధికారులు

## కుట్టు శిక్షణ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లాలోని కొర్రెముల, దుండిగల్‌లో ఉన్న కుట్టు శిక్షణ కేంద్రాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సందర్శించారు. గురువారం మేడ్చల్ జిల్లా పరిదిలోని కొర్రెముల గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని, అదే విధంగ దుండిగల్‌లోని కుట్టు శిక్షణ కేంద్రాన్ని కూడ ఆయన సందర్శించి మహిళలతో మా ట్లాడారు. విద్యార్థులకు సకాలంలో దుస్తులను అందజేయాలని ఆయన వారికి సూచించారు. దుస్తుల తయారుకు సంబంధించి ఆయన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామాల్లో కుట్టు శిక్షణ కేంద్రాలకు వచ్చే మహిళలను గుర్తించి సకాలంలో విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాలని అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య సూచించారు. ఆయనతో పాటు జిల్లా డిఆర్‌డిఓ సాంబశివరావు,పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ



కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో శిక్షణ ఇచ్చిన జిల్లా నోడల్ అధికారి బి.కేశురామ్,పాల్గొన్న తిరుమలేశ్, గోపాల్, రంగాచారిల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 23, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ (లోకసభ) ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి కౌంటింగ్ సూపర్‌వైజర్లకు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి కౌంటింగ్ సూపర్‌వైజర్లకు, అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగ డిస్ట్రిక్ట్ లేవల్ ట్రైనర్స్ కౌంటింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్, శిక్షణ, ఈవిఎంల కౌంటింగ్ శిక్షణపై సవివరంగ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ నోడల్ అధికారి బి.కేశురామ్, డిస్ట్రిక్ట్ లేవల్ మాస్టర్ ట్రైనర్స్ తిరుమలేశ్, వి.గోపాల్, రంగాచారి, ఇతర సిబ్బంది పాల్గొని కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇవ్వటం జరిగింది.

## నకిలీ విత్తనాలు పట్టివేత

### పత్తి నకిలీ విత్తనాలు స్వాధీనం : వ్యక్తి అరెస్ట్



నకిలీ విత్తనాలను పట్టుకున్న మండల వ్యవసాయ అధికారి రమేశ్, ఎస్ఓటి టీమ్, జీనోమ్‌వ్యాలీ సిఐ యాదయ్యకు అప్పగించిన దృశ్యం

**శామీర్‌పేట,మే 23, ప్రభాతవార్త** తుక్కపల్లి రాజీవ్‌రహదారిన బుల్లోరా క్యారియర్ వాహనంలో నకిలీ పత్తి విత్తనాలను తరలిస్తుండగ శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్, ఎస్ఓటి పోలీసు బృందం పట్టుకుని జీనోమ్ వ్యాలీ పోలీసులకు అప్పగించారు. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి రాజీవ్ రహదారిన నకిలీ విత్తనాలను బుల్లోరా వాహనంలో తరలిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఓటి,ఎంఎఓ బృందం నిఘా పెట్టి పట్టుకున్నారు. అయితే తుర్కపల్లి రాజీవ్‌రహదారిన కర్ణాటక రాష్టం నుంచి మంచిర్యా లకు బుల్లోరా వాహనంలో సుమారు 1200కిలోల (లూజ్ కాటన్ సీడ్) పత్తి నకిలీ విత్తనాల బస్తాలను (రవాణ) తరలిస్తుండగ ఆ బృందం వారు నిఘా పెట్టి పట్టుకున్నారు. సుమారు వీటి విలువ 30లక్షల రూపాయలు ఉంటుందని అన్నా రు. వీటిని తరలిస్తున్న నికిలీ విత్తనాల బస్తాలను, ఒక వ్యక్తిని తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసులకు అప్పగించటం జరిగిందని మండల వ్యవసాయ అధికా రి సిహెచ్ రమేశ్ పేర్కొన్నారు. దీనిలో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ యాదయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు సకాలంలో దుస్తులు సిద్ధం చేయాలి : అదనపు కలెక్టర్

**ఘట్‌కేసర్ రూరల్, మే 23, ప్రభాత వార్త:** విద్యార్థులకు సకాలంలో దుస్తులు అందించేందుకు మహిళా కుట్టు శిక్షణ కేంద్రాలు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెములలో నిర్వహింపబడుతున్న మహిళా కుట్టు శిక్షణ కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మహిళలతో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యేలోపుగా విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కుట్టబడుతున్న దుస్తులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రానికి విద్యార్థులకు కుట్టాల్సిన బట్టను అదనపు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు, కుట్టు శిక్షణ కేంద్రం మహిళలున్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : తహశీల్దార్

**కొడంగల్,మే 23ప్రభాతవార్త** ప్రభుత్వ మద్దతు ధరతో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తహశీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దనందిగామ,పర్సాపూర్ గ్రామాల్లో ఐకేపీ అద వ్యర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాల నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.సేకరించిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పండించిన ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం గల ధానా ్యన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని మద్య దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని రైతులకు సూచించారు.

## నర్సాపూర్ వ్యవసాయ శాఖ మండల ఇంచార్జీ ఏవోగా రాజశేఖర్

**నర్సాపూర్ మే, 23. ప్రభాతవార్త :**

నర్సాపూర్ వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల ఇంచార్జ్ ఏవోగా రాజశేఖర్ బదిలీ పై వస్తున్నారు. గతంలో నర్సాపూర్ వ్యవసాయ శాఖలో విధులు నిర్వహించిన ఏవో అనిల్‌కుమార్ ఏసిబి కేసులో పట్ట బడగా ఆయన స్థానంలో మాసాయిపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇంచార్జీ ఏవోగా విధులు నిర్వ హించిన రాజశేఖర్ నర్సాపూర్ ఇంచార్జీ ఏవోగా బం దిలీ పై వస్తున్నారు. ఈ మేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు.

## విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**బెజ్జంకి, మే 23, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రొ॥ జయశంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం తోర్నాలో ఈనెల 24న విత్తన మేళా నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి బి.సంతోష్ తెలిపారు. విత్తన మేళాలో వానాకాలం వరి సాగుకు అణువైన వరి రకాలు కెఎన్ఎం-118, జెజిఎల్ 24423, దొడ్డు రకం, కెఎన్ఎం-1638, డబ్ల్యుఎల్-44, డబ్ల్యుజిఎల్-962 సన్న రకాలు, కంది డబ్ల్యుఆర్‌జీఈ-97 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండల రైతులు విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అందుబాటులో జనుము విత్తనాలు

**చిన్నశంకరంపేట, మే23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చిన్నశంకరంపేట, గవ్వలపల్లిలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసా యా ధికారి లక్ష్మీ ప్రవిణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పంట పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డును తీసుకొని విత్తనాలను పొందవచ్చని ఆయన సూచించారు.

## బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, మే23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి మృతి చెందిన కుంట్ల పాండుకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో బాధిత కుటుంబానికి గురు వారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి రూ.2 లక్షల భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నాయ కులు ఖాజామైనోద్దీన్, మైసయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**నర్సాపూర్ మే, 23. ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఒక గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఎస్ఐ పుష్పరాజ్ కథనం ప్రకారం .....గురువారం మండల పరిదిలోని రెడ్డిప ల్లి బస్టాప్‌వద్ద రోడ్డు పక్కన గల ఒక చెట్టు వద్ద నీరసంగా పడిఉన్న గుర్తుతెలియని వ్యక్తి పడిఉం డటం చూసిన కొందరు అతడిని నర్సాపూర్ ప్రభు త్వ ఏరియా ఆసుపత్రికి తరిలించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్స పోందతూ ఆ గుర్తు తెలియని వ్యక్తి మధ్యాహ్నం మృతి చెందినట్లు తెలిపారు. ఈ గుర్తు తెలియని వ్యక్తి కి సంబందించిన ఎలాంటి వివరాలు తెలియలేదన్నారు. ఈమేరకు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదిలో ఉంచినట్లు తెలిపారు. ఈ గుర్తుతెలియని వ్యక్తి వివరాలు ఎవ్వరికైనా తెలిస్తే నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్‌లు 8712657941 నెంబర్‌కు గాని లేదా 8712657940 నెంబర్‌లకు ఫోన్ చేసి తెలుపగలరని ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు.

## మాధాపూర్‌లో మంచినీటికి ఎద్దడి పట్టించుకోని అధికారులు

**నర్సాపూర్ మే, 23. ప్రభాతవార్త :**

నర్సాపూర్ మండల పరిధిలోని మాధాపూర్ గ్రామంలో గత రెండు నెలలుగా మంచినీటి ఎద్దడి నెలకొనగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గురువారం ఎంపిడివో కార్యా లయం ముందువారు విలేకరులతో మాట్లాడుతూ .గ్రామంలో మంచి నీటి ట్యాంక్ కు సరఫరా అయ్యే బోర్‌గత రెండు నెలలుగా చెడిపోవడంతో మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రెండు నెలలుగా పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక అధికారికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని అన్నారు. మంచినీటి కోసం వ్యయసాయ బోర్‌లను ఆశ్రయిస్తు చిన్నలు, పెద్దలు అనేక అవస్థలు ఎదు ర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ విషయంలో కలుగజేసుకొని మా గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈకా ర్యక్రమంలో గ్రామస్తులు కిష్టయ్య, సంజీవ్, మహెందర్, నర్సింలు, లింగయ్య, కిష్టయ్య, ప్రబా కర్, బ్యాగరి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులను పరిశీలించిన ఏపిఓ

**నాగల్‌గిద్ద, మే 23, ప్రభాతవార్త:** మండల పరిధి లోని ముక్టాపూర్‌లో కొనసాగుతున్న జాతీయ గ్రామీ ణ ఉపాధి హామి పనులను గురువారం ఉపాధి హామి ఏపిఓ మురళీకృష్ణ పరిశీలించారు. ఈ సం దర్భంగా ఏపిఓ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశించిన కొనమాన పద్ధతి ప్రకారం పనులు చేయా లని ఉపాధి కూలీలకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామి టెక్నికల్ అసిస్టెంట్ సోనేష్, మోహన్ తదితరులు ఉన్నారు.

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్‌గా నౌబాద్ జగన్

**జహీరాబాద్, మే 23, ప్రభాతవార్త:** భారతీయ జన తా పార్టీ జహీరాబాద్ అసెంబ్లి కన్వీనర్‌గా నౌబాద్ జగన్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి ఉత్వర్వులు జారీ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామానికి చెందిన నౌబాద్ జగన్ పార్టీలో వివిధ స్థాయిలో గత రెండు దశాబ్దాలుగా అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. తనకు పార్టీ అసెంబ్లి బాధ్యతలు అప్పగించిన కిషన్‌రెడ్డికి అందుకు సహకరించిన పార్టీ నాయకులకు నౌబాద్ జగన్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులతో మమేకమై పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# స్థానికసంస్థలకు ముహూర్తమెన్నడో !?

**పల్లెల్లో స్పెషల్‌అధికారుల పాలనలో పంచాయితీలు అభివృద్ధికి దూరమవుతున్న పల్లెలు**




గ్రామ పంచాయతీ కార్యాలయం (ఫైల్)

**హుస్నాబాద్, మే 23, ప్రభాతవార్త** పల్లెలు ప్రగతి సాధిం చాలంటే గ్రామస్వరాజ్యం సాధించాలని బాపూజీ కలలు కన్నట్లుగా ముందుకు సాగడంలేదు. ఆయా రాజకీయపార్టీలు తమకు అనుకూలంగా మలుచుకుంటూ తమకు నచ్చిన పద్ధతిలోనే స్థానికసంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు యోచి స్తున్నారు, వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు ముగిసిన అనంతరం స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు రావడంతో స్థానికసంస్థల ఎన్నికల వాయిదా పడ్డాయి. పల్లెల్లో ప్రభువుల పాలన ముగియగానే స్పెషల్ అధికారులతోనే ప్రభుత్వం పాలన సాగిస్తుంది. దీంతో పల్లె ప్రజానీకం అభివృద్ధికి నోచుకోక అష్టకష్టాలు పడాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ దశలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్ని కలను తెలంగాణ ప్రభుత్వం తామిచ్చిన హామీలను అమలు చేశాకే నిర్వహిస్తే ప్రజల ఓట్లను దండుకోవచ్చని భావిస్తున్న ట్లు ఆయా రాజకీయపార్టీల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు హామీ ఇచ్చినట్లుగా ప్రధానంగా వ్యవసాదారుల పంట రుణాలకు సంబందించి రుణమాఫీతో పాటు రిజర్వేషన్ల అమలు ప్రభుత్వం చేపట్టాల్సి ఉంది. ఇందుకు ప్రభుత్వం ముందుగా ఇవి అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగవచ్చని భావిస్తున్నట్లు వినికిడి. ఈ తరుణంలో ముందుగా కులగణన చేపట్టి అనంతరం రిజర్వేషన్లు ప్రక్రియను ముగించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ప్రభు త్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు, గృహలక్ష్మి పథకాలను రాష్ట్రంలో అమలు చేసి ఎన్నికల బరిలో దిగితే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఓట్లు పడతాయని పార్టీ భావిసుస్తున్నట్లు సమాచారం

# తాలు, తేమ పేరుతో రైతులకు మోసం

### ధనలక్ష్మి రైస్‌మిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: రైతులు



రైస్‌మిల్ సిబ్బందిని నిలదీస్తున్న రైతులు

**కొండపాక, మే 23, ప్రభాతవార్త** ధాన్యంలో తాలు, తేమ పేరుతో తూకంలో రైస్‌మిల్ యాజమాన్యం మోసం చేస్తున్న రంటూ రైస్‌మిల్ సిబ్బందిని రైతులు నిలదీశారు. గురు వారం కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం గ్రామా నికి చెందిన రైతులు ముద్దాపూర్ శివారులోని ధనలక్ష్మి రైస్‌మిల్‌లో సిబ్బందిని నిలదీసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిప్పారం రైతు గడ్డం మల్లేశం మాట్లాడుతూ రైస్‌మిల్ యాజమాన్యంతో ముందుగా మాట్లాడుకున్న ఒప్పందం ప్రకారం ప్రభుత్వం ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యం తాలు పట్టకుండా కిలోల 42.200 గ్రాములు కొనుగోలు చేసేలా మాట్లాడుకున్నమని తెలిపారు. కాని రైస్‌మిల్ సిబ్బంది ధాన్యం లారీలు మిల్లుకు వచ్చిన ప్రతిసారి తాలు, తెమ ఎక్కువగా ఉందంటు రైతుల ను ఇబ్బందుకు గురి చేస్తున్నరని మండి పడ్డారు. మా ట్లాడుకున్న దాని కంటే మరో 500 గ్రాముల ధాన్యం అధికంగా ఇవ్వలని అ విధంగా ఒప్పుకుంటేనే మిల్లులో లారీల నుండి ధాన్యాన్ని దింపుకుంటామని బెదిరిస్తున్నట్లు అయన తెలిపారు. 45 డిగ్రీల ఉష్ణోగ్రత కలిగిన ఎండలో అరబెట్టిన ధాన్యానికి సైతం వంకలు పెడుతూ సంచుల్లో సాంఫిల్‌ను మద్యలో నుండి కాకుండా ఇటు చివర, అటు చివర తీస్తు తాలు, తెమ ఉంది అంటు నానా రకాలుగా రైతును ఇబ్బందులకు గురి చేస్తు ధాన్యాన్ని తీసుకొకుండా తిరస్కరిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మిల్లు యాజమాన్యం అడిగిన దానికంటే 200 గ్రాముల ధాన్యం ఎక్కువగా ఇస్తున్నామన్నారు.

విషయం తెలుసుకున్న మిల్లు యాజమాన్యం అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి శాంతిపజేశారు. మారోసారి ఇలాంటి తప్పు జరగకుండా చూసుకుంటామని రైతులకు హామి ఇచ్చారు. మిల్లు యాజమానులకు తెలువకుండా ఈ తతాంగాం అంత జరగడంలేదని రైతులు అనుమానం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా జరుగు తుందని మండి పడ్డారు. వరి నాట్లు వేయగానే రోగం తగిలి కొంత పంట పోయిందని, వరి పొట్టదశలో ఉండగా సాగునీరు అందక కొంత పంట ఎండిపోయిందని ఎంతో కొంత చేతికొచ్చిన ధాన్యం అమ్ముకుందామంటే మిల్లు యాజ మానులు రైతులను దొపిడి చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైన అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు.



అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

## ప్రారంభమైన ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్, మే23, ప్రభాతవార్త** హుస్నాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రరంభమయ్యాయి. గురువారం వైశాఖ పౌర్ణమి సందర్భంగా ప్రారంభమైన జాతర ఉత్సవాలు జూన్22న ముగియనున్నాయి. జాతర ప్రారంభోత్సవం సందర్భంగా అమ్మవారికి మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పట్టు వస్త్రాలు సమ ర్పించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఎల్లమ్మ జాతరకు ప్రతీ ఏటా వేలాధి మంది భక్తులు దర్శనానికి వస్తారని ఆలయ అర్చకులు పరమేశ్వర్ వర్మ వెల్లండించారు. నెల రోజుల పాటు జరిగే ఈ జాత ఉత్సవాలకు చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తారన్నారు. ఉద్యోగాలు, సంతానం కోం ఇక్కడ ముడుపులు కట్టడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ప్రాచీనమైన ఈ దేవాలయంలో ప్రతీ ఇంటి నుండి మహిళలు అమ్మవారికి చార, జాకెట్, గాజులుఒడిబియ్యం పోయడం సాంప్రదాయంగా వస్తుందన్నారు.

## నిధులు లేక ఇబ్బందులు పడుతున్నాం..బిల్లులు చెల్లించండి

### ఎంపిడివోకు వినతి పత్రం అందించిన కార్యదర్శులు




మండల ప్రజాపరిషత్ అధికారికి వినతి పత్రం అందిస్తున్న కార్యదర్శులు

**అక్కన్నపేట, మే23, ప్రభాతవార్త** గ్రామ పంచాయతీలకు బిల్లులు రాక నిధుల కొరతతో ఇబ్బందులు పడుతున్నామని.. పెండింగ్‌లో ఉన్న బిల్లులు ప్రభుత్వం ద్వార నిధులు సమకుర్చే విధంగా సహకరించాలని కోరుతూ గురువారం రోజున మండల కార్యదర్శులు మండల ప్రజాపరిషత్ అధికారి బానోతు జయరాంనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల నిర్వహనకు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడంతో తమ సొంత డబ్బులు పెట్టుకుని తాము ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు గుగులోతు మోహన్‌నాయక్, లక్ష్మీకంతరావు, సుభాష్, మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నరసింహ స్వామి కళ్యాణం

**కోహెడ, మే 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శనిగరం గ్రామంలో గల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అదిలక్ష్మీ, చెంచులక్ష్మీ, యోగానంద లక్ష్మీ, నరసింహ స్వామి కళ్యాణం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ కర్ర జయశ్రీ రవీందర్ దంపతుల చేతుల బమీదుగా అర్చకులు శ్రీరంగం సంతోష్, పరంకుశం, వంశీలు, స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనసింహస్వామి యూత్ సంఘం సభ్యులు, కళ్యాణ వేదికను ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కర్ర శ్రీహరి, బుడుగు నర్సయ్య, గాండ్ల కనకయ్య, దర్శనాల తిరుపతి, అకుల చంద్రయ్య, దొమ్మాట కనకరెడ్డి, కర్ర మనోహర్, పుల్లూరు సత్తయ్య, ఎంపిటిసి కొంపల్లి స్వప్న శశిధర్, కమ్మరి అవినాస్, చింతపూల తిరుపతి, వేల్పుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద నుంచి రక్షించండి



గుంపులు గుంపులుగా రోడ్డుపై తిరుగుతున్న వీధి కుక్కలు

**చిన్నకోడూరు, మే 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో కుక్కల బెడదతో ప్రజలు, బాటసారులు, ద్విచక్ర వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి అయిదంటే చాలు రోడ్డు గుండా ద్విచక్ర వాహనాలపై వెళ్లలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని అవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో రాత్రి వేళ రోడ్లపైకి రావాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. చిన్న పెద్ద అనే తేడ లేకుండా కుక్కలు దాడి చేసి పిక్కలు తీస్తున్నాయి. రహదారి గుండ వెళ్లే బాటసారులు, ద్విచక్ర వాహనాదారులపై, పశువులపై కుక్కలు పరుగులు తీసి మరి కరుస్తున్నాయి. అలాగే తెల్లవారు జామున వాకింగ్ వెళ్లే వారిపై సైతం కుక్కలు దాడులు చేస్తున్నాయి. దీంతో ఎంతో మంది గాయాలకు గురవుతున్నారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.




బుద్ధ జయంతిని పురస్కరించుకుని జహీరాబాద్‌లో శాంతి పావురాలను ఎగరేస్తున్న ఉత్సవ కమిటి సభ్యులు

## జహీరాబాద్‌లో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

**జహీరాబాద్, మే 23, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో గురువారం బుద్ధ పూర్ణిమ జయంతి ఉత్సవాలను ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో బుద్ధుని విగ్రహానికి పూజలు నిర్వహించి జాతీయ రహదరి గుండా జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి కమిటి సభ్యులు నివాళులు అర్పించి శాంతి కపోతాలను ఎగురేశారు. బైక్ ర్యాలీ పట్టణం గుండా మండలంలోని బూచినెల్లి వద్ద గల సారనాథ్ బౌద్ధ విహార్ వరకు కొనసాగింది. బౌద్ధ విహార్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పలువరు బౌద్ధ దీక్షులు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ సమాజానికి గౌతమ బుద్ధుడు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు లెక్చరర్ అశోక్ కుమార్, సభ్యులు మొగులయ్య గౌతమ్, రాంచందర్ భీంవంశీ, డి శ్రీనివాస్, బి నర్సయ్య, డాక్టర్ సీతారాం, డి విఠల్, కే బిచ్చయ్య, నరసింహులు, న్యాయవాది గోపాల్, సతీష్ దశరథ్, రవి కాంత్, జి అనంతరావు, మచ్చేందర్, బాలరాజ్, బక్కన్న, సుభాష్, కర్ణం రవికుమార్, రాజుకుమార్, ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల రామయ్యను దర్శించుకున్న బిజెపి నాయకులు




భద్రాచలంలో బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు తో కలిసి భద్రాచల రామయ్యను దర్శించుకున్న నర్సాపూర్ బిజెపి నాయకులు

**నర్సాపూర్ మే, 23. ప్రభాతవార్త :** నర్సాపూర్ బిజెపి అధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు తో కలిసి నర్సాపూర్‌బిజెపి నాయకులు మెదక్ పార్లమెంట్ యువ మోర్చా కన్వీనర్ సంతోష్‌గౌడ్, నర్సాపూర్‌యువ మోర్చా నాయకులు అరవింద్ వాల్దాస్‌ల అధ్వర్యంలో నర్సాపూర్ బిజెపి నాయకులు కార్యకర్తలు అందరు కలిసి భద్రాచలం వెళ్లి ఆ భద్రాచల రామయ్యను దర్శించుకున్నారు. ఈమేరకు మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు విజయం సాధించి మెదక్ ఎంపిగా గెలిపించాలని ఆ బద్రాద్రి రామయ్యను వేడుకున్నారు.. ఈ కార్యక్రమంలోమెదక్ పార్లమెంట్ యువ మోర్చా కన్వీనర్ సంతోష్‌గౌడ్, నర్సాపూర్‌యువ మోర్చా నాయకులు అరవింద్ వాల్దాస్ ల తో పాటు సం గారెడ్డి జల్లా యువమోర్చా నాయకులు నరెన్‌దేశ్‌పాండే, యువ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, నర్సాపూర్ యువమోర్చానాయకులు పోతురాజుఅనిల్, శ్యామ్‌గౌడ్, యువమోర్చా మండల ప్రదాన కార్యదర్శి కుమ్మరి సురేశ్, వేణుగౌడ్, శశిగౌడ్, మహేశ్‌గౌడ్, యువ మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**అల్లాదుర్గం, మే 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ నిరుపేదల కొరకు ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి రోగిని ఆప్యాయంగా పలుకరిస్తూ వారికి చికిత్సలు అందిం చాలన్నారు. ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు నేరుగా ప్రభు త్వ ఆసుపత్రులకు వచ్చి చికిత్సలు అందుకునేలా వైద్య సిబ్బంది విధులు నిర్వహించా లన్నారు. విధి నిర్వాహణలో అలక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు ఆసుపత్రిలోని ఆరోగ్య సిబ్బంది హాజరు పట్టికను, పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు శ్రీకాంత్, హెల్త్ సూపర్‌వైజర్‌లు చంటి, రవీందర్, రాజమణి, అసిస్టెంట్ స్టిఫ్ నర్స్ స్వర్ణ, హెల్త్ అసిస్టెంట్లు జైశ్రీ, వనిత, యాదమ్మ, సిబ్బంది జ్యోతి, హలీం, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.



గడిపెద్దాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



ఐనా దాడిలో చనిపోయిన గొర్రెలు

## గొర్రెల మందపై ఐనా దాడి : 60 గొర్రెల మృతి

**చిన్నకోడూరు, మే 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాచాపూర్ గ్రామానికి చెందిన పున్నం మల్లయ్య తన వ్యవసాయ బావి వద్ద పశువుల పాకలో గొర్రెలను తోలి ఇంటికి వచ్చారు. బుధవారం రాత్రి గొర్రెల మందపై ఐనా జంతువు దాడి చేసి 60 గొర్రెలను చంపివేసింది. ఈ సంఘటనలో బాధితుడు మల్లయ్య సుమారు లక్ష మేర నష్టం వాటిలినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అదుకొని అర్థిక సహాయం అందించాలని గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాజుల బాబు, బిఆర్ఎస్ నాయకులు సుంచు ఎల్లయ్యలు కోరారు. సంఘటన స్థలాన్ని అటవీశాఖ రేంజ్ అధికారి ఇకాయొద్దీన్, సెక్షన్ అధికారి బుచ్చయ్య, శ్రీకాంత్‌లు సందర్శించారు. ఐనా జంతువు కాలు ముద్రలు గుర్తించి పరిశీలించారు. బాధితున్ని ఎంపిపి కూర మా ణిక్యరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ పరామర్శి ంచారు. వారి వెంట తాజా మాజీ ఉపసర్పంచ్ పున్నం సురేష్, ఎఫ్‌పిఓ చైర్మన్ గడ్డం వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఏలేటీ రాజారెడ్డి, గుర్రాల రాజారెడ్డి, కుమారస్వామి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## గొల్లకుర్మ యాదవ సోదరుల ఆశలు ఆవిరి

### -గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు

**గజ్వేల్, మే 23 (ప్రభాతవార్త):** మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు హయాంలో గొల్ల కురుమ యాదవులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో 75 శాతం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేశారని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో గొల్లకురుమల ఆశలు ఆవిరి అయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి గొల్లకురుమలకు ఎలాంటి ఉపయోగం లేకుండాపోయిందన్నారు. గతంలో డిడిలు కట్టిన వారికి ఇప్పటి వరకు గొర్రెలను పంపిణీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పట్టి పీడిస్తుందని, ఇప్పటి వరకు ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. గొర్రెలు ఇవ్వకపోతే డిడిలు కట్టిన డబ్బులు అయినా తిరిగి ఇస్తారో లేదో అని ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. గ్రామీణ పేద గొల్లకురుమల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలని, దీనిపై స్పష్టమైన ప్రకటన చేయాలని గొల్లకురుమ లబ్ధిదారుల తరపున వంటేరు డిమాండ్ చేశారు.

## ఘనంగా 2వ వారం జారత ఉత్సవాలు

### -బోరంచ నల్లపోచమ్మను దర్శించుకున్న భక్తులు



బోరంచ నల్లపోచమ్మను దర్శించుకుంటున్న భక్తులు

**మనూర్, మే 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బోరంగ గ్రామంలోని బోరంచ నల్లపోచమ్మ 7వారాల జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం 2 వారం జారత ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఆలయానికి ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయ కమిటి బాధ్యులు ప్రత్యేక కౌం టర్లు ఏర్పాటు చేశారు. మనూర్ ఎస్ఐ మూడు అంబరయ్య తన సిబ్బందితో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దుస్వామి, నాగయ్య స్వామిలు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాలి డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్య



మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఆర్‌డిఎ పిడి

**బెజ్జంకి, మే 23, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు యూని ఫామ్స్‌ను సకాలంలో అందించాలని డిఆర్‌డిఎ పిడి జయదేవ్ ఆర్య అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని మహిళా సంఘాల అధ్వర్యంలో స్కూల్ యూనిఫాం కుట్టుటకు ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాలను అయన సంద ర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫాంలు విద్యార్థులకు అందించాలన్నారు. సరైన కొలతలతో కుట్టి పాఠశాలల పున: ప్రారంభానికి ముందే పాఠశాలలకు యూనిఫాంలు అందించాలన్నారు. యూనిఫాంలు కుట్టడడం వేగవంతం చేసి త్వరగా అందించాలన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ అంజయ్య, ఏపీఎం నర్సయ్య, సీసీ సారయ్యలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ గుడ్లు అమ్ముతున్నది నేను కాదు.. గుడ్లు సప్లయ్ చేసే ఏజెంట్...!

### శైలజ కిరాణం యజమాని గాదర్ల కుమారస్వామి

**హుస్నాబాద్, మే23, ప్రభాతవార్త** నల్లబజారుకు తరలుతున్న అంగన్‌వాడీ పౌష్టికాహారం శీర్షికతో బుధవారం రోజున ప్రభాతవార్తలో ప్రచురితమైన వార్తకు శైలజ కిరాణం యజమానిస్పందించారు. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రతినిధితో మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వార గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పసి పిల్లలకు అందిచే కోడిగుడ్లు పక్కదారి పడుతూ తన కిరాణంలో అమ్ముతున్నారని వచ్చిన ఆరోపనల్లో వాస్తవం లేదని, వాస్తవానికి తన కిరాణం పక్కన ఉన్న మరో వ్యక్తి అంగన్‌వాడీలకు గుడ్లు సరఫరా చేస్తుంటాడన్నారు. తన షాపుకు బోర్డు లేకపోవడంతో కోడిగుడ్లు కొనుగోలు చేసిన వారు శైలజ కిరాణం అని భ్రమపడి వార్త ప్రతినిధికి సమాచారం అందిచిఉంటారన్నారు. ఈ ఆరోపనలో వాస్తవం లేదని పక్కషాపులో యజమాని లక్ష్మణ్ అమ్ముతుండాడని తెలిసిందన్నారు. ఈవిషయంపై లక్ష్మణ్ వివరణ కోరగా అంగన్‌వాడీకి గుడ్ల సరఫరా 20వ తేదిన ముగిసిందని, తాను గుడ్లను అమ్ము తున్న విషయం వాస్తవమేనని అదికూడా తెలిసిన వారికి మాత్రమే ఇస్తున్నానన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, మే23, ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి ఖాజాపూర్ తండాలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన చత్రియ(38), వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మే 1నాడు తన ఎద్దులకు మేపుతుండగా అందులో ఒక ఎద్దు ఛత్రియను కోమ్ములతో ఎత్తి పడవేయడగా, అతని మెడలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు వెంటనే నార్సింగిలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు సిద్దిపేట జిల్లాలోని లక్ష్మక్కపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి ఒక కోడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**న్యాల్‌కల్, మే 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ అర్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫ రా ఉండదని, అందుకు వినియోగదారులు విద్యుత్ అధికారులకు తమ వంతు సహకరించాలన సూచించారు.